సెప్టెంబరు 16, 2023, శనివారం
EVENING DIGITAL EDITION
Bammera Pothana
..first rural news portal in telangana
# పాలకుర్తి ఎక్స్‌ప్రెస్ న్యూస్
PALAKURTHI EXPRESS NEWS
సాయంకాల ముచ్చట్లు

# స్థానికేతరుడైన ఎర్రబెల్లిని ఓడించాలి

## మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు

**తొర్రూరు:** పాలకుర్తిని పరాయి వాళ్ళ పాలు చేయ వద్దని.. సానికేతరుడైన ఎర్రబెల్లిని ఓడించాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర రావు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంతో సంబంధం లేని మంత్రి దయాకర్ రావు ఇక్కడి ప్రజలను మభ్యపెట్టి గెలుస్తున్నాడని దుయ్యబట్టారు. సునాయాసంగా ఈ ఎన్నికల్లోనూ గెలుస్తానని ప్రగల్భాలు పలుకుతున్న దయాకర్ రావు ఎందుకు కాంగ్రెస్, ప్రతిపక్షాల నాయకులను కొనుగోలు చేస్తున్నాడని ప్రశ్నించారు. ఎర్రబెల్లికి ఓటమి భయం పట్టుకుందని అందుకే తండా బాటల పేరిట కాలికి గజ్జె కట్టుకొని తిరుగుతున్నాడన్నారు. ఎర్రబెల్లి ఎన్ని జిమ్మిక్కులు చేసినా గిరిజనులు కాంగ్రెస్ వైపే ఉంటారన్నారు. తాము తలుచుకుంటే 30 మంది ముఖ్యమైన బీఆర్ఎస్ లీడర్లను కాంగ్రెస్ లో చేర్పించుకునే సత్తా ఉందన్నారు. నియోజకవర్గానికి ఏం చేశావో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెన్నూరు రిజర్వాయర్ ను పూర్తి చేయలేదని, ఎక్కడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని.. ప్రతి హామీ మోసపూరితమన్నారు. ఎర్రబెల్లి ని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని... అందరూ కంకణ బద్ధులైతే బీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు. సోనియా గాంధీ ఆశయం మేరకు తెలంగాణను దొరలు, దోపిడీదారుల నుంచి తప్పించి కాంగ్రెస్ కు పట్టం కట్టాలన్నారు. తెలంగాణ కలను నెరవేర్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపేందుకు విజయభేరి సభను పార్టీ పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటగిరి



సుదర్శన్, గూడెల్లి వెంకన్న, దేవేందర్ రాజు, పబ్బాల రాము, నలమాస సమ్మయ్య గౌడ్, దీకొండ శ్రీనివాస్, బచ్చలి లక్ష్మణ్, రాంపల్లి రవి, ఎద్దు కొమురెల్లి, కొమ్ము సోమన్న వీరమనేని రమేష్, ఎండీ పాషా, నాయకులు మాచర్ల సత్తయ్య, రామచంద్రు, సతీష్, జూకంటి వెంకన్న, రాజకుమార్, ఎస్.కె రాజబెల్లి, పవన్, అశోక్ మహేష్, సురేందర్, అఖిల్, పాండియా నాయక్, రంగయ్య, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి లో చీరల పంపిణీ చేస్తున్న ఎర్రబెల్లి ఉష

## అవకాశం కల్పిస్తే అందనంత ఎత్తుకు ఎదుగుతారు

**రాయపర్తి:** అతివలు అధైర్య పడొద్దని అవకాశం కల్పిస్తే అందనంత ఎత్తుకు ఎదుగుతారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉష పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 6 సెంటర్లకు చెందిన 300 మంది మహిళలకు డ్రెస్ కోడ్ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒక్కప్పుడు మహిళలు ఇంటికే పరిమితం అయ్యేవాళ్ళన్నారు. మహిళా సంఘాల ఏర్పాటుతో అనేకమంది ఆర్థికంగా ప్రయోజనం అందుకుంటున్నారన్నారు. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓ మంచి ఆలోచన చేసి శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దింతో అనేక మందికి లబ్ది చేకూరుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, బీఅర్ఎస్ మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, రైతు బంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాం చందర్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే ప్రయోజనం



**రాయపర్తి:** అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే డ్రైవింగ్ లైసెన్స్ ఉండడం వల్ల ప్రయోజనం చేకూరుతుందని ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉష అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను శనివారం ఆమె పరిశీలించారు. మండలంలోని రాయపర్తి, గట్టికల్, బాలాజీ తండాలకు చెందిన 200 మంది యువతకు లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడికి వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, ప్రోగ్రాం నియోజకవర్గం ఇన్చార్జి రత్నాకర్ రెడ్డి, ఇన్చార్జులు అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్ల స్వామి, సాయి కిరణ్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తండా బిడ్డల గోసను తీర్చిన కేసీఆర్

**ప్రత్యేక పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎందే.. మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు: మంత్రి**

**తొర్రూరు:** తండా బిడ్డల గోసను తీర్చిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని గుడిబండ తండా, పెద్ద మంగ్యా తండా, టీక్యా తండా, బొజ్జ తండా కొమ్మనపల్లి తండా, సోమవరపుకుంట తండాల్లో తండా బాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసారు. గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కొన్ని బీటీ రోడ్లకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తూ మంత్రి ఆయా తండాల్లో పర్యటించారు. తండా వాసులు, మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి, కుంకుమ తిలకం దిద్ది, ఎడ్ల బండి పై ఊరేగిస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. ఒక్కో తండాకు రూ. కోటితో అనేక అభివృద్ధి పనులతో , సంక్షేమ కార్యక్రమాలతో గతంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి పరచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనుల, ఆది వాసీల ఏండ్ల గోసను సీఎం కెసిఆర్ ఎడబాపితే, గిరిజనులకు రిజర్వేషన్లు పెంచి వారి అభివృద్ధికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పాటుపడుతుంటే, ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని మంత్రి ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్‌ని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని, కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి



వున్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతోందన్నారు. రైతుల నడ్డి విరచడానికి 3 గంటల కరెంటు చాలంటోందని, 24 గంటల కరెంటు కావాలా... 3 గంటల కరెంటు కావాలో... 3 పంటల బిఆర్ ఎస్ కావా లో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ప్రజల్ని విభ జించి పాలించే కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్ నేతలను మన నియోజకవర్గంలో కాలు పెట్టనివ్వ వద్దన్నారు. తరిమి కొట్టి మనల్నిమనం కాపాడుకోవాలన్నారు. మన కోసం పాటుపడుతున్న సీఎం కెసిఆర్ కు, నాకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నానని, ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారని, ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారన్నారు. మనమే ఎప్పటికీ ఇక్కడే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచులు లకావత్ శోభన యాకూబ్, మాలోతు కాలు నాయక్, జాటోతు శారదా రమేష్, జాటోతు కౌసల్య బోజు, పాడియా రమేష్ నాయక్, బానోతు యాకమ్మ కిషన్ నాయక్, నాయకులు కర్నే నాగరాజు, కుర్ర శ్రీనివాస్, నలమాస ప్రమోద్, జాటోతు స్వామి నాయక్, కోటి రామ్ నాయక్, జగన్, సోమ్లా నాయక్, వెంకన్న, బాసు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఆంగ్ల ఉన్నతి శిక్షణా కార్యక్రమం

**తొర్రూరు:** ఈరోజు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూర్ లో మూడు రోజుల ఆంగ్ల ఉన్నతి శిక్షణా కార్యక్రమం విజయవం తంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉన్నతి కార్యక్రమం ఒక నిరంతర కార్యక్రమమని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న విద్యార్థిని విద్యార్థులు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడే విధంగా తయారు చేయబడిందని, దీనిని ఉపాధ్యాయులంతా కూడా సద్వినియోగం చేయాలని కోరారు. సిలబస్ పూర్తి చేయడం కన్నా విద్యార్థులకు వారి తరగతుల స్థాయిలలో నేర్చుకోవాల్సిన లర్నింగ్ అవుట్ కమ్స్ నేర్చుకునే విధంగా చేయాలని చెప్పారు. అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ రవి, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ, సతీష్ రెడ్డి, ఆంతోని డిసౌజా, సంగీత, మహబూబాబాద్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మో హన్, మహ బాద్ జిల్లా కార్యదర్శి భూమా వెంకటేశ్వర్లు, వివిధ మండలాల కన్వీనర్లు కో- కన్వీనర్లు సురేష్



కుమార్, జావిదుల్లా బేగ్, శివకుమార్, సురేంద్ర గుప్తా, అంజయ్య మరియు తొర్రూర్ డివిజన్లో పని చేయుచున్న ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్టా మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్ ఆంగ్ల విభాగం నుండి మహబూబాబాద్ జిల్లా విద్యా శాఖలో ఏఎంఓగా పదవిని అలంకరించిన చంద్రశేఖర్ ఆజాద్‌ను, జిల్లాస్థాయిలో స్పెల్ విజర్డ్ మరియు స్టోరీ టెల్లింగ్ పోటీల నిర్వహణ కోసం పదివేల రూపాయల సహకారం అందజేసిన సురేంద్ర గుప్తాను, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ, సతీష్ రెడ్డి, అంతోని డిసౌజా, సంగీతలను మహబూబాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన జనిత, జావేదుల్లా బేగ్, అంజయ్య అంతోని డిసౌజా, సంగీతలను ఘనంగా శాలువాతో సత్కరించారు.


## ఆదిపత్యం అంతుచూసిండ్లు..

**దిక్కార స్వరాలకు పురిటిగడ్డ పాలకుర్తి**

**సాయుధ వీరుల యాధిలో ఉద్యమ నేల**

**రేపు తెలంగాణ విమోచన దినోత్సవం**

**పాలకుర్తి, ఎక్స్ ప్రెస్ న్యూస్:** ఇక్కడి ప్రతి చెట్టూ, పుట్టా ఉద్యమ వీరులకు ఆశ్రమిచ్చినవే.. ఇక్కడి గాలి పోరాట ఊపిరినిచ్చింది. ఇక్కడి మట్టి వాసన చెబుతుంది.. వీరుల నెత్తుటి తడి ఇంకా ఆరిపోలేదని. మూగ బోయిన బానిస గొంతులను తట్టి లేపిన వీరులను కన్న నేల పాలకుర్తి. బాంఛన్ కాల్మొక్తా అన్న బడుగుల చేత బందూకులు పట్టించిన దిక్కార స్వరాలకు పురిటి గడ్డ పాలకుర్తి ప్రాంతం. ఒకరు కాదు, ఇద్దరూ కాదు.. పల్లె పల్లెనా దొరల ఆదిపత్యంపై తిరుగు బాటు చైతన్యం పాలకుర్తి. నిజాం మూకల తుపాకి గుండ్లకు గుండెను ఎదురు చూపి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, దేశ్ ముఖ్ ల కత్తి పోట్లకు నెత్తురుతో నేలను తడిపిన షేక్ బందగీ, కొంగు నడుముకు చుట్టి దొర పెత్తనంపై పులిలా గర్జించిన వీర వనిత ఐలమ్మ, ఆత్మగౌరవ పోరాటం చేసిన కొన్నె పుల్లమ్మ, ప్రజా క్షేత్రంలో జనభేరి మోగించిన జీడి సోమనర్సయ్య ,ఇంకా ఎందరో.. అది 1946 సం. నిజాం నవాబుల పాలన అరాచకంగా కొనసాగుతుంది. విస్నూర్ దేశ్ ముఖ్ దొరల ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. 60 గ్రామాలు దొరల ఆదిపత్యంలో వెట్టి చాకిరిలో మగ్గుతున్నాయి. వేల ఎకరాల భూములు దొరల కబంద హస్తాల్లో ఉన్నాయి. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కావాలంటూ తిరుగుబాటు ప్రారంభమవుతున్న సందర్భం. పొద్దంతా కాయా, కష్టం చేసిన మట్టి మనుషులంతా ఒక్కటై సంఘం అండతో 'జులుసు' (ప్రదర్శన) ప్రారంభించారు. 'సంఘం వర్ధిల్లాలి, వెట్టి చాకిరి నశించాలి.. భూమి, భుక్తి కావాలంటూ నినాదాలు మారు మోగుతున్నాయి. అప్పటి వరకు చెట్టూ, గట్లల్లో గొర్రెలను మేపి వాటిని దొడ్లో చేర్చిన యువకుడు దొడ్డి కొమురయ్య 'గొర్రెలకున్న స్వేచ్ఛ మాకు లేకపాయే ' అంటూ ప్రదర్శన ముందు వరుసలో చేరాడు. క్రూరత్వానికి మారు పేరైన దొరసాని ప్రజలను చిత్రహింసలు పెట్టే కేంద్రమైన గఢి దగ్గరకు ప్రదర్శన సమీపించింది.



దాంతో ప్రదర్శనలో పాల్గొన్న వారు మరింత ఉత్సాహంతో నినాదాలను హోరెత్తించారు. అంతలోనే పిడుగుల వలె తూటాలు కురిసాయి. ముందు వరుసలో ఉన్న కొమురయ్య పొట్టలోకి దూసుకెళ్ళాయి. ఆ వీరుడి మరణం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికింది. భూ సమస్యను దేశ వ్యాప్తంగా చర్చాంశనీయం చేసింది. యావత్ తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది.

Bammera Pothana

సెప్టెంబరు 16, 2023, శనివారం

EVENING DIGITAL EDITION

..first rural news portal in telangana

# పాలకుర్తి ఎక్స్‌ప్రెస్ న్యూస్

PALAKURTHI EXPRESS NEWS

సాయంకాల ముచ్చట్లు



## ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోటీలు

**రాయపర్తి:** నైజాం విముక్త స్వాతంత్ర అమృత ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ లలో శనివారం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి మనితేజ, చందా అశ్విత, ద్వితీయ బహుమతి శరణ్య, ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి షకీరా, ద్వితీయ బహుమతి సమీర లకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు రావుల అనిల్ కుమార్, కమిటీ సభ్యులు గడ్డం సురేందర్, మైస మహేందర్, ఉపాధ్యాయులు రావుల భాస్కరరావు, పాత పద్మావతి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను జయప్రదం చేయండి



**పెద్దవంగర:** నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబా దులో నిర్వహించే విజయభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, చిన్న వందల ఎంపిటిసి మెట్టు సౌజన్య నగేష్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ కలను నెరవేర్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపేందుకు విజయభేరి సభను జయప్రదం చేయాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. సభకు భారీగా తరలి వెళ్లి సోనియాగాంధీకి నీరాజనాలు పాలకి పాలకుర్తి సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగు మురళి, పొడి శెట్టి సైదులు, పన్నీర్ వేణు, దాసరి శ్రీనివాస్ గద్దల స్వామి, కాలేరు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి



**పెద్దవంగర:** మహిళలు ఆర్థికంగా నిలబెట్టుకోవాలని ఎర్రబెల్లి చారిటబుల్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దవంగర మండలంలోని నాలుగు సెంటర్ లోని మూడవ బ్యాచ్ కు చెందిన 200 మంది మహిళాలకు శనివారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళాలకు చీరలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మిరాంచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి,జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి, ఎంపీటీసీ సభ్యులు ఎదునూరి శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, సీసీలు సుధాకర్,ట్రైనర్లు కన్నె స్వప్న,అనూష,అనపురం రాణి, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు



**కొడకండ్ల:** పేదల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందే యాకయ్య,లిమండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజిలు అన్నారు శనివారం. కొడకండ్ల, రామవరం గ్రామాల్లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, పథకం ద్వారా మంజూరైన చెక్కులను వారు పంపిణీ చేసి మాట్లాడుతూ. పేదింటి ఆడిబిడ్డల పెళ్లిళ్లు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారనీ, దీంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారం తగ్గిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు పసునూరి మధుసూదను,మందుల శిరీష్–మల్లేష్, ఎంపీటీసీలు కుందూరు విజయలక్ష్మి చెంచు మణెమ్మ, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరములు, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి, ఉప్పసర్పంచ్ లు రమేష్, రేణుక, తదితరులు పాల్గొన్నారు..

## బీజెపిలో పలు మండలాల యువత చేరిక



**దేవరుప్పుల:** నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన యువత బీజెపి రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కొడకండ్ల మండలం పెద్దబాయి తండాకు చెందిన గూగులోతు శంకర్, గుగులోతు అంజన్న , గుగులోతు అనిల్, గుగులోతు సుధాకర్, గుగులోతు నర్సింహ్మ ఉన్నారు. కార్యమ్రంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు భాగాల నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**తొర్రూరు:** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రాన్స్ కో ఏడిఈ పి. రాజిరెడ్డి అన్నారు.మండలంలోని వెలికట్ట శివారులోని శ్రీనివాస్ గార్డెన్‌లో శనివారం భార్గవి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలని అన్నారు. కష్టంతో కాదని ఇష్టంతో చదవాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడకుండా చదివి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో సాయి సందీప్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రయ్య, భార్గవి కళాశాల డైరెక్టర్, కరస్పాండెంట్ సునావత్ మంగీలాల్, డైరెక్టర్ జె. సర్జన్, అధ్యాపకులు వెంకటేష్, శ్రీకాంత్, యాకు నాయక్, కృష్ణమూర్తి, సంపత్, అనిత, ప్రవళిక, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ విగ్రహాల పంపిణీ

**దేవరుప్పుల:** మండల కేంద్రంలోని ఎంఆర్ గార్డెన్‌లో పాలకుర్తి, దేవరుప్పుల , కొడకండ్ల మండలాల గణేష్ యూత్ అసోసియేషన్‌లకు బీజెపి రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ విగ్రహాలను పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా విగ్రహాలను గణేష్ యూత్ యువకులకు అందజేస్తున్నాననీ, నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో సజావుగా కొనసాగించి ఆధ్యాత్మికత చింతన పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి,తిరుపతి నాయక్, సాయి, గణేష్, రమేష్, రాజోజు నరసింహ చారి, రామారావు, మహేష్, సందీప్, హరీష్, బాబురావు, మహేష్,నరసయ్య,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యురాలికి అండగా నిలిచారు

### నిరుపేదకు ఇల్లు కట్టించిన వావిలాల గ్రామస్థులు





**పాలకుర్తి, ఎక్స్ ప్రెస్ న్యూస్:** నిత్య తమ మద్యనే తిరుగుతున్న నిరుపేద ధీన స్థితిని పెద్ద మనసుతో అర్థం చేసుకున్నారు. ఆ గ్రామస్థులు. అసలే కటిక దారిద్ర్యం, ఆపై తనను నమ్ముకొని పెరిగి పెద్ద అవుతున్న పసి బాలుడు. ఎండా, వానకు.. గాలి దుమారానికి.. తల దాచుకుంటున్న ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియక కాలంపై ఆధారపడి బతుకుతున్న అభాగ్యురాలికి ఇల్లు కట్టించి ఆదర్శంగా నిలిచారు వావిలాల గ్రామస్థులు. వివరాలకు జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన చిప్పల సోమక్కకు ఎనిమిదేండ్ల క్రితం భర్త చనిపోయాడు. ఇద్దరు కుమారులు బతుకు దెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్ళారు. వృద్ధ వయసులో ఏ పని చేయలేక తన బిడ్డ కొడుకు గణేష్తో కలిసి మట్టి గోడలపై రేకులు వేసుకొని చుట్టూ పరదాలు కట్టుకొని తల దాచుకొని జీవనం సాగిస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియక భయపడి తన పదేండ్ల మనుమడితో కలిసి పక్క వారి ఇంట్లో కొన్ని రోజులు తల దాచుకుంది. ఈ క్రమంలో వావిలాల గ్రామానికి చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్ ఫెక్టర్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ గంట రవిందర్ తమ స్వగ్రామానికి వెళ్ళగా సోమక్క ఆయనను కలిసి తన గోడును వివరించింది. దీంతో స్పందించిన ఆయన గ్రామంలోని వాట్సాప్ గ్రూప్లో బాధితురాలి పరిస్థితిని పోస్టు చేసాడు. అందరూ కలిసి తలా ఓ చెయ్యేసి ఇల్లు కట్టిద్దామని ప్రోత్సహించాడు. దీంతో స్పందించిన గ్రామస్థులు తమకు తోచిన సహాయాన్ని చేయగా రూ. 67,300 విరాళాలు అందాయి. ఆర్థిక స్థోమత లేని కొందరు గ్రామస్థులు ఇంటి నిర్మాణానికి కావాల్సిన పనులు చేసారు. మిగిలిన ఖర్చును హెల్పింగ్ ఫౌండర్ గంట రవిందర్ భరించారు. ఇంటి నిర్మాణాన్ని గ్రామస్థులంతా పట్టుదలగా తీసుకొని మొత్తం 45 రోజుల్లోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసారు. శనివారం బాధితురాలిని కొత్త ఇంట్లో వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ వందేమాతరం రవీంద్ర, డా. కల్నల్ బిక్షపతి, సర్పంచ్ గంట భాస్కర్, ఎంపిటిసి నల్లపు మౌనిక అశోక్ లు కలిసి గృహ ప్రవేశం చేయించారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ సరస్వతి



**తొర్రూరు:** విద్యార్థులు లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పుప్పాల సరస్వతి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సరస్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కమిషనర్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యం పెంపొందించుకోవాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చిన్నతనంలోనే లక్ష్యాన్ని నిర్ధేశించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటూ, సమ యపాలనతో ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. లక్ష్య సాధన పోరాటంలో విద్యార్థులు ఓటమిని సైతం గుణపాఠంగా నేర్చుకుని ఇష్టంతో కష్టపడి చదవాలని సూచించారు. నేటి ఆధునిక కాలంలో చదువుల భారంతో విద్యార్థులు మానసిక సంఘర్షణ పడుతున్నారన్నారు. వాటి నుంచి విద్యార్థులు బయటకి వచ్చేలా టీచర్లు ప్రత్యేకంగా పర్సనాలిటీ, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు ఎం. సాగర్, బి. శ్రీను, ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు లాకావత్ యాదగిరి నాయక్, మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, జర్నలిస్టు జిలుకర రాజు, అధ్యాపకులు ఏ. శ్రీనివాస్, బి. వెంకన్న, జి. కృష్ణ, బి. దివ్య తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకెళ్లి సమస్యలు పరిష్కరించాలి





మాట్లాడుతున్న ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి హాజరైన ప్రజాప్రతినిధులు

### ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి

**రాయపర్తి:** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. ఆయన అధ్యక్షతన శనివారం రాయపర్తి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు ఆయా శాఖల నివేదికలను చదివి వినిపించారు. మిషన్ భగీరథ పనులు చేసి చాలా రోజులవుతున్న బిల్లులు రావడం లేదని రాగన్న గూడెం గ్రామ సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి సభ దృష్టికి తీసుకురాగా పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో గ్రామాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి రంగు కుమార్, ఎంపీడీవో కిషన్, వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కోదాటి దయాకర్ రావు, లేతాకుల సుమతి యాదవ రెడ్డి, చిన్నాల వనజ లక్ష్మీనారాయణ, ఐత రాం చందర్, గాదె హేమలత, జగన్, భద్రు నాయక్, కిషన్ నాయక్, కందికట్ల స్వామి, బీజ్జాల సంధ్య, భూక్య క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ప్రజాదరణకు కొదవలేదు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల:** బీఆర్ఎస్‌కు నియోజకవర్గంలో ప్రజాదరణకు కొదలేదనీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పెద్దమదూరుకు చెందిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజెపి, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు పర్వతగిరిలో మంత్రి ఎర్ర బెల్లి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నుండి బోరేం నరేందర్ రెడ్డి బీజేవైఎం జనరల్ మండల కార్యదర్శి అకవరం రాజు, ఓబిసి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, కర్రే వీరేష్ ,వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షుడు కర్రే వీరేష్, గోడిషాల శివ, గోకారపు బాబు ,నాగెల్ల సంపత్, మునిగే శోభన్ గనపాక వినోద్ ,కలగోని వినయ్, గనుపాక శ్రీకాంత్, పానుగంటి రమేష్ ,దండబోయిన ఉమేష్ కర్రే మల్లేష్ పొదల సతీష్ కర్రే వీరస్వామి రమేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, బస్వ మల్లేష్ , చింత రవి, కోతి ప్రవీణ్, నల్ల ఉమేష్, ఆకవరం పెద్దారెడ్డి, ఎంపిటిసి పానుగంటి గిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ మాను పాటి వెంకటేష్, గ్రామ ఇంచార్జ్ తీగల సత్తయ్య, పార్టీ నాయకులు నారెడ్డి సంజీవరెడ్డి మండల యువజన నాయకులు చంద్రగిరి సంపత్ మానుపాటి ఉపేందర్ జోగు శ్రీశైలం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

**కొడకండ్ల:** హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరవ సురేష్ నాయక్ కోరారు. పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంథల నరసయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారం బిక్షపతి కొడకండ్ల టౌన్ అధ్యక్షులు రవీందర్ మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య .కిసాన్ సెల్ అధ్యక్షులు.జగన్మోహన్ రెడ్డి. కీసర సునీల్ రెడ్డి గారు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దబాయి తండా కాంగ్రెసు కమిటీ ఎన్నిక

**కొడకండ్ల:** జనగామ జిల్లా కొడకండ్ల మండలంలో పెద్దబాయి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు అంతా కష్టపడి పనిచేసికాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని సోనియా గాంధీ వాళ్లనే తెలంగాణ ఏర్పడిందని ప్రతి ఒక్క కార్యకర్త ఒక కార్యకర్త పార్టీ కోసం పనిచేయాలని కోరారు.గ్రామ పార్టీ అధ్యక్షులుగా,: వాంకుడోత్ బిక్షపతి ఉపాధ్యక్షులుగా. వాంకుడోబాలు ప్రధాన కార్యదర్శిగా. వంకుడోతు ఏష.కోశాధికారిగా. వంకుడోతు. సహాయ కార్యదర్శిగా. వంకుడోత్ సురేందర్ కిసాన్ సెల్ అధ్యక్షులు. వాంకుడోత్ పంజా గ్రామ మహిళ అధ్యక్షురాలు. వాంకుడోత్ కౌసల్య. గ్రామ ఎస్టీసెల్ అధ్యక్షులు. వాంకుడోత్ భాస్కర్ గ్రామ యూత్ అధ్యక్షులుగా. వాంకుడోత్ సీనుయూత్ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ సుధాకర్. ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెతల సోమనర్సయ్య కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్. ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారం బిక్షపతి ఎఫ్ సి ఎస్ డైరెక్టర్. శ్రీనివాసు. అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**పెద్దవంగర:** అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. వారికి పండ్లు, వాటర్ బాటిల్ అందజేసి కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షుడు రంగు మురళి, నాయకులు ఓరుగంటి సతీష్, దాసరి శ్రీనివాస్, గద్దల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కొడకండ్ల:** పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ జాజుల శ్రీలేఖ అన్నారు. శనివారం పాకాల అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ మహాసయోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసూతి అయ్యేంతవరకు జాగ్రత్తలు పాటిస్తూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక ఆహారాన్ని తీసుకుంటూ ఐసీడీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఎంపీటీసీ వీరారెడ్డి లక్ష్మీదేవితో కలిసి సర్పంచ్ పిల్లలకు అన్నప్రాసన చేయించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ, పంచాయతీ కార్యదర్శి కోట బయన్న, ఏఎన్ఎం ఎలీషా, అంగన్వాడి టీచర్లు శ్రీలత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.